క్లుప్తంగా

మహిళలు ఆర్థికంగా ఎదగాలి



కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఆలేరురూరల్ : మహిళలు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణ కేంద్రంలోని వైఎస్ఎన్ గార్డెన్‌లో మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో వంద మంది మహిళలకు ఇచ్చిన కుట్టు శిక్షణ ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవడానికి కుట్టు శిక్షణ ఎంతో దోహద పడుతుందన్నారు. అనంతరం చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తన సొంత నిధులతో సమకూర్చిన కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చైర్మన్ సంధ్యారెడ్డి, టీ పీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, ఎంపీటీసీ ప్రశాంత్, జిల్లా నాయకులు పేరపు సిద్దులు, కట్టెగొమ్ముల విద్యాసాగర్, విక్రమ్, జహంగీర్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

వలిగొండ : మండలంలోని ఏదుళ్లగూడెం స్టేజి వద్ద ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఎలిమినేటి మనోజ్ రెడ్డి, ఎలిమినేటి మణిత్ రెడ్డి, ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

9నుంచి క్రికెట్ పోటీలు

మోత్కూరు : మండలంలోని అనాజిపురం గ్రామంలో ఈ నెల 9 నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు సుభాష్ చంద్రబోస్ టోర్నమెంట్ కమిటీ నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రథమ బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు అందజేయనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 7674072984, 9515057445 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

గుండాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రాష్ట్రీయ బాల వికాస్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి బాల బాలికలకు బరువు, ఎత్తు నమోదు చేశారు. విద్యార్థులందరికీ కంటి పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గిరిజ, డాక్టర్ ఎం.డీ అరాఫత్, అన్నపూర్ణ, లలిత, ప్రధానోపాధ్యాయుడు గిరివర్ధన్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ఆత్మకూరు(ఎం): మండలంలోని తుక్కాపురం గ్రామంలో శుక్రవారం మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దయ్యాల రాజు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సంస్థాన్ నారాయణపురం : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు కొంగరి మారయ్య, నెల్లికంటి జంగయ్య, రాచకొండ నర్సింహ, గాలయ్య, అంజనేయులు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

ఆలేరురూరల్: పట్టణానికి చెందిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రావుల రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బార్ అసోషియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య, లాయర్లు వీరస్వామి, వంగరి శివకుమార్, బాబురావు, జూకంటి రవీందర్, గుడ్ల స్వామి, సుదగాని శ్రీహరి, మొగుళ్ల రాజారెడ్డి, సాయికృష్ణ, బీమగాని హరిబాబు, సంతోష పాల్గొన్నారు.

9న బీఆర్ఎస్ సమావేశం

యాదగిరిగుట్ట: బీఆర్ఎస్ ఆలేరు నియోజకవర్గ స్థాయి విస్తృత స్థాయి సమావేశాన్ని ఈ నెల 9న నిర్వహించనున్నట్లు ఆ పార్టీ యువజన విభాగం నియోజకవర్గ కన్వీనర్ గడ్డమీది రవీందర్‌గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు హాజరు కానున్నట్లు తెలిపారు. విస్తృత స్థాయి సమావేశానికి పార్టీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామశాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, యూత్, విద్యార్థి, మహిళా, రైతు విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ఆత్మకూరు(ఎం): ప్రతిఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ జ్యోతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గ్రామ సభలను నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్‌లు అండాలు, స్వప్న, శ్రీవాణి, ధనమ్మ, యశోధ, మంగమ్మ, లక్ష్మికళ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు సంక్షేమ పథకాలు అందిస్తాం



గుండాల : గ్రామ సభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



భూదాన్‌పోచంపల్లి : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

గుండాల: గడపగడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం గుండాల, సీతా రాంపురం గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన గ్రామ సభల్లో పాల్గొని మాట్లాడారు. గుండాల మండలంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అభివృద్ధి చేస్తానన్నారు. తనకు అత్యధిక మెజార్టీ అందించిన సీతారాంపురం గ్రామాన్ని దత్తత తీసుకొని గ్రామంలో సబ్ స్టేషన్ నిర్మిస్తానని, రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయిస్తానన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఓపీ రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పలువురికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి, ప్రజా ప్రతినిధులు చిందం వరలక్ష్మి, ఎం.మాధవి, కె.అనిత, దార సైదులు, కొర్న నరేష్, బొంగు శ్రీశైలం, పాల అబ్బులు, పీఏసీఎస్ చైర్మన్ లింగాల భిక్షం, ఆల్డా డైరెక్టర్ ఇమ్మడి దశరథ గుప్తా, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, మండల ప్రత్యేక అధికారి బి.వెంకటేశ్వర్లు, తహసిల్దార్ జలకుమారి, ఎంపీడీఓ శ్రీనివాసులు, వైద్యాధికారి హైమావతి, ప్రధానోపాధ్యాయుడు గిరివర్ధన్, ఎంపీఓ జనార్దన్ రెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ.షర్ఫోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలన్నీ నెరవేరుస్తాం : ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : ప్రజలకు ఇచ్చిన హామిలన్నింటిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని 11వ వార్డుతో పాటు మండలంలోని దంతూర్, వంకమామిడి గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీలకు అతీతంగా ప్రతిపేదవాడికి సంక్షేమ ఫలాలు అందాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఇటీవల మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, సీతక్కను వేర్వేరుగా కలిసి నియోజవర్గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రా అందజేశానని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి, ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి, వైస్‌ఎంపీపీ పాక వెంకటేశ్, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, ప్రత్యేకాధికారులు విద్యాసాగర్, దేవ్‌సింగ్, తహసిల్దార్ వీరాబాయి, ఎంపీడీఓ బాలశంకర్, మున్సిపల్ కమిషనర్ నర్సింహ రెడ్డి, కౌన్సిలర్లు కుడికాల అఖిలబలరాం, భోగ భానుమతివిష్ణు, సర్పంచ్‌లు దోటి కుమార్, బొడిగె శంకరయ్య, ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షురాలు బత్తుల మాధవిశ్రీశైలంగౌడ్, సామ రవీందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం, మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మోహన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు భారత లవకుమార్, మోహన్‌రెడ్డి, రమేశ్, సూరెపల్లి రమేశ్, భారత వాసుదేవ్, వెంకట్‌రెడ్డి, యాదగిరి, భూపాల్‌రెడ్డి, జయసూర్య పాల్గొన్నారు.

కొనసాగుతున్న గ్రామ సభలు



భువనగిరి : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ అమరేందర్, ప్రజాప్రతినిధులు



యాదగిరిగుట్ట రూరల్: గ్రామ సభలో పాల్గొన్న ఎంపీపీ చీర శ్రీశైలం



చౌటుప్పల్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి

భువనగిరి : పట్టణంలోని 13,21వ వార్డుల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ అమరేందర్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి పాల్గొన్నారు.

వలిగొండ : అర్హులందరికీ ఆరు గ్యారంటీలు అమలు చేయాలని ఎంపీపీ నూతి రమేష్ అన్నారు. గురువారం మండలంలోని మొగిలిపాక, కేర్చుపల్లి, వెల్వర్తి, జంగారెడ్డిపల్లె గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ముద్దసాని శశికళ రెడ్డి, పసల అన్నామేరీ శౌరి, మద్దెల మంజుల, శివరాత్రి ఎల్లమ్మ, ఎంపీటీసీలు పసల జ్యోతి విజయ్, తుమ్మల వెంకట్ రెడ్డి, బూడిద సత్తమ్మ యాదయ్య,మండల ప్రత్యేక అధికారి శేఖర్ రెడ్డి, ఎంపీడీఓ గీతా రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఏఓ అంజనీదేవి, ఏపీఓ కేదారీశ్వర్, ఆర్ ఐ మనోహర్, కర్ణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని కుంకుడుపాముల, బి.తుర్కపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. తహసీల్దార్ లాల్ బహదూర్, ఎంపీడీఓ జి.జలేందర్‌రెడ్డి, సర్పంచ్‌లు బొక్క యాదిరెడ్డి, చెరుకు సోమయ్య, ఎంపీటీసీలు ఏనుగు పుష్పావెంకట్‌రెడ్డి, శిరీష పాల్గొన్నారు.

గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలి

బొమ్మలరామారం : ప్రజా పాలన గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని మండల నోడల్ అధికారి, జిల్లా గ్రౌండ్ వాటర్ డీటీ జ్యోతి కుమార్ అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి, జలాల్‌పూర్, లక్ష్మీతండా, మైలారం కింది తండాల్లో శుక్రవారం జరిగిన ప్రజాపాలన గ్రామ సభలను పరిశీలించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస రావు, ఎంపీడీఓ సరిత, ఎంఆర్‌ఐ వెంకట్ రెడ్డి, విజయరామారావు, ఎంపీఓ మాలిని, సర్పంచ్‌లు సంగిశెట్టి వెంకటేష్, మంజులరాజన్ నాయక్, బీరప్ప, సరియా నాయక్, కొండోజు ఆంజనేయులు, రామిడి జంగారెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలంలోని టి. రేపాక, సింగారం, రాయిపల్లి, సర్వేపల్లిలో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు పంజాల సుమతి, సుంకిశాల ఎల్లయ్య, ఏనూతల ప్రమీల, జామ యాదయ్య, ఎంపీటీసీ పల్లెర్ల సత్యనారాయణ, మర్యాల వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ ఎండి నిరంజన్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ పార్థ సింహారెడ్డి, ఆర్ఐ మల్లికార్జున్, ఎంపీఓ పద్మావతి పాల్గొన్నారు.

గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

యాదగిరిగుట్ట రూరల్: ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చీర శ్రీశైలం అన్నారు. మండలంలోని సైదాపురం, మాసాయిపేట గ్రామాల్లో శుక్రవారం ప్రజా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఎంపీఓ చంద్రశేఖర్, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీటీ నర్సింగరావు, సర్పంచ్‌లు సువర్ణ, బీర్ల శంకర్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని బీబీనగర్, వెంకిర్యాల, గూడూరు, కొండమడుగు, భట్టుగూడెం, చిన్నరావులపల్లి, నెమురగొముల జంపల్లి గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల ప్రత్యేకాధికారి అన్నపూర్ణ, తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీఓ శ్రీవాణి, ఎంపీఓ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండల పరిధిలోని మంతపురి శర్బనాపురం గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అభయ హస్తం ఆరు గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీఓ సలీం, సర్పంచ్ పారుపల్లి లావణ్య కాంగ్రెస్ నాయకులు పేరపు స్వామి, నోముల చందు, కొరుటూరి సతీష్, పేరపు సిద్దులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని కంకణాలగూడెం, చిమిర్యాల, లచ్చమగూడెం, చిల్లాపురం గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారులు జైపాల్‌రెడ్డి, మాన్యనాయక్, తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీఓ రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీల అమలు కోసమే ప్రజా పాలన

భువనగిరి రూరల్ : మండలంలోని సమాత్‌పల్లి, నాగిరెడ్డిపల్లి, ఎర్రంబల్లి, తాజ్ పూర్ గ్రామాల్లో శుక్రవారం ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, జెడ్పీటీసీ సబ్బురు బీరు మల్లయ్య, సర్పంచ్ లు జక్కా కవిత రాఘవేందర్ రెడ్డి, ఎల్లంల శాలిని జంగయ్య యాదవ్, ఎంపీటీసీ సామల వెంకటేష్, మట్ట పారిజాత శంకర్ బాబు, ఎంపీడీఓ గుత్తా నరేందర్ రెడ్డి, తహసీల్దార్ అంజిరెడ్డి, ఆర్ఐ భద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, ర్యాకల శ్రీనివాస్, నాగయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలంలోని వర్టూర్, గిరిబోయినగూడెం, ఆరేగూడెం గ్రామాల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంజీవ రెడ్డి, సర్పంచ్‌లు పన్నాల బాయమ్మ, సుదగాని సత్తమ్మ, మారబోయిన బాలసిద్దులు, నెమ్మాణి స్వప్నసుబ్రమణ్యం, తహసీల్దార్ శాంతిలాల్, ఎంపీడీఓ వీరస్వామి, ఆకుల కిషన్, నరేష్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఎల్లగిరి గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, ప్రత్యేకాధికారి శ్రీలక్ష్మి, ఎంపీడీఓ సందీప్‌కుమార్, సర్పంచ్ రిక్కల ఇందిరాసత్తిరెడ్డి, ఉపసర్పంచ్ సాయిరెడ్డి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

మున్సిపాలిటీ పరిధిలో..

మున్సిపాలిటీ పరిధిలోని 17, 18వ వార్డుల్లో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమీషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డి, ఎస్ఐ.ధనుంజయ, కౌన్సిలర్లు లక్ష్మణ్, శైలజభాస్కర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామంలో శుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి పి.యాదయ్య, ఎంపీడీఓ మనోహర్‌రెడ్డి, తహసీల్దార్ డి.రాంప్రసాద్, సర్పంచ్ రజిత పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని ముల్కలపల్లి జేతురామ్‌తండా, దత్తాయపల్లి, ఇబ్రహీంపూర్ గ్రామాల్లో శశశుక్రవారం ప్రజా పాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి జినుకల శ్యాంసుందర్, సర్పంచ్‌లు వెన్నకూచి రాంమోహన్‌శర్మ, ఇమ్మడి మల్లప్ప, నాగారం మహేందర్, నూనావత్ లలిత, ఎంపీటీసీ గిద్దె కరుణాకర్, ప్రతిభారాజేశ్‌నాయక్, తహసీల్దార్ దేశ్యా నాయక్, ఎంపీడీఓ ఉమాదేవి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

రాజాపేట : సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, ఏఎస్ఐ యాదయ్యలు అన్నారు.మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి కళాశాల విద్యార్థులకు శుక్రవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, వెంకటేశం, అధ్యాపకులు గుర్రం పాండరి, కృష్ణ, కర్ణాకర్, అనీల్, శ్రవణ్ కుమార్‌రెడ్డి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోపణలపై విచారణకు సిద్ధం



మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతీబలరాం

రామన్నపేట : నిధులు దుర్వినియోగం జరిగాయని కాంగ్రెస్, సీపీఎం ఎంపీటీసీలు చేస్తున్న ఆరోపణలపై విచారణకు సిద్ధంగా ఉన్నానని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం అన్నారు. శుక్రవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విచారణలో తనపై తప్పు తేలితే పదవినుంచి తప్పుకుంటానని, విచారణ జరిపించకుండానే అవిశ్వాసం పెట్టడం బాధాకరమన్నారు. మెజార్టీ సభ్యుల ఆమోదం మేరకే తీర్మానాలు చేసి పనులు చేపట్టామన్నారు. ఏనాడు ఏకపక్షంగా వ్యవహరించలేదన్నారు. సర్వసభ్య సమావేశాల్లో మహిళలని కూడా ఆమెవెంట ఎంపీటీసీలు గొరిగె నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు, దోమల సతీష్, గాదె పారిజాత, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ ఆమేర్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

రామన్నపేట: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం అన్నారు. శుక్రవారం రామన్నపేటలో జరిగిన సీఐటీయూ అనుబంధ కార్మిక సంఘాల సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం కార్మికుల సంక్షేమం విస్మరించిందన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో గొరిగె సోములు, బందెల భిక్షం, లలిత, మంజుల, మారయ్య, రాము, అంజయ్య, రాములు, సువర్ణ, నర్సింహ పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

రామన్నపేట : యువత క్రీడల్లో రాణించాలని ఎస్ఐ ఎం.లక్ష్మయ్య, సర్పంచ్ ఎడ్ల మహేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెల్లంకి గ్రామంలో స్థానిక యువకులు ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో ఐక్యత, పోరాట పటిమ పెరిగి మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా క్రికెట్ కప్, జెర్సీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రోళ్ల నర్సింహ, అయిటిపాముల పెద్దులు, నాగేష్, ఎడ్ల నరేందర్‌రెడ్డి, కిరణ్, ప్రవీన్, గంజి భాస్కర్, మధు,, మల్లారెడ్డి , సాయికుమార్, శివకుమార్, శరత్‌చంద్ర, సాయికుమార్, హేమంత్ పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు రశీదును చూపిస్తున్న విద్యార్థులు

మోత్కూరు : విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతికుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో ఏఐఎస్ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన శాంతికుమార్ మాట్లాడుతూ గత పదేళ్లుగా విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ప్రతి గ్రామంలో పాఠశాల కావాలని, మండల కేంద్రాల్లో సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉపకార వేతనాలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చరణ్, అరవింద్, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యూ ఇయర్ క్యాలెండర్లు, డైరీల ఆవిష్కరణ



వలిగొండ : క్యాలెండర్, డైరీ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి

వలిగొండ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మన్నెం నరేందర్ రెడ్డి ,పొట్లపల్లి స్వామి, మైసోల్ల కిరణ్ కుమార్ ,తంగెళ్ల లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని శుక్రవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆలేరు బ్రాంచ్ కార్యాలయంలో మేనేజర్ వై.చంద్రశేఖర్‌తో కలిసి ఆసంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిగల రాములు, కోశాదికారి వంగపల్లి మల్లేషం, తోట మల్లయ్య, మధుసుదన్, చిలుక రామనర్సయ్య, రవిశర్మ, వెంకట్రావు, వెంకటేశ్వర్ రావు, పాకాల క్రిస్టఫర్, జి.కిష్టయ్య, సీహెచ్ నర్సయ్య, కుమారస్వామి, భిక్షపతి పాల్గొన్నారు.

రాజాపేట : ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను శుక్రవారం ఆ పార్టీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్, నాయకులు బుడిగె పెంటయ్య గౌడ్, బింగి రమేష్, బల్ల యాదేష్, కటుకం గణేష్, ప్రశాంత్,, మురళి, చిన్నపోచయ్య, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య శ్రీరాముడి అక్షింతల ఊరేగింపు



ఆత్మకూరు (ఎం) : అక్షింతల పంపిణీలో పాల్గొన్న గ్రామస్తులు



మోత్కూరు : అయోధ్య శ్రీరాముడి అక్షింతల కలశాలను ఊరేగిస్తున్న భక్తులు

ఆత్మకూరు(ఎం): మండలంలోని పల్లెర్ల గ్రామంలో శుక్రవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకు ముందు గ్రామంలో అక్షింతల కలశాలను ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాయిని నర్సింహరెడ్డి, జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి పాల్గొన్నారు.

మోత్కూరు : పట్టణంలో శుక్రవారం అయోధ్య శ్రీరాముడి అక్షింతల కలశాలను శుక్రవారం ఊరేగింపు చేశారు. అనంతరం ఇంటింటికీ అక్షింతలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరు శ్రీనివాస్, మొగుళ్లపల్లి సోమయ్య, గడ్డం నర్సింహ, పోచం సోమయ్య, ఎడ్ల రాము, అమరేందర్, దొంతి నర్సింహ రెడ్డి, ఆరె శ్రీను, వంగరి రాములు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



వలిగొండ : సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

చౌటుప్పల్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పంతంగి గ్రామంలో శుక్రవారం నిర్వహించిన వికసిత్ భారత్ సంకల్ప్‌యాత్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. చేతివృత్తిదారుల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన విశ్వకర్మయోజన పథకం విదివిధానాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో భారతదేశ కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తమయ్యాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాతరాజు సత్యం, ఉపసర్పంచ్ బోయ లింగస్వామి, మునగాల తిరుపతిరెడ్డి, ఊడుగు వెంకటేశం, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కట్ట కృష్ణ, కాసుల వెంకటేశం, భాస్కర్, వెంకటేశం, దుర్గయ్య, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

బీబీనగర్: బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని మాజీ ఎంపీ, ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు బూర నర్సయ్యగౌడ్ కోరారు. మండల కేంద్రంలోని శుక్రవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ఎదుర్కొనేందుకు బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ శ్రీకాంత్, అసెంబ్లీ కన్వీనర్ కృష్ణ, మండల అధ్యక్షుడు జంగారెడ్డి, నాయకులు ప్రభాకర్, లక్ష్మారెడ్డి, బలరాంరెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, స్వామిగౌడ్, విశ్వనాథం కొండల్ పలువురు నాయకులు తదతరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి

వలిగొండ : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అక్కంపల్లి, లింగరాజుపల్లి గ్రామాల్లో ఆయన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి ఉమా కృష్ణ, రాజేశ్వరి నర్సింహ, నాయకులు బందారపు లింగస్వామి, దంతూరి సత్తయ్య, బచ్చు శ్రీనివాస్, మంద నర్సింహ, కణతాల అశోక్ రెడ్డి, బందారపు రాములు, బొడిగె ఆనంద్, బ్రహ్మయ్య, గంధమల్ల బాలయ్య, మందడి ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలి



మాట్లాడుతున్న పాశం భాస్కర్

భూదాన్‌పోచంపల్లి : పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్‌హాల్‌లో బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్యనే పోటీ ఉంటుందన్నారు. అయితే దశాబ్దాలుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్‌పై ప్రజలకు నమ్మకం లేదన్నారు. ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పట్టణ అధ్యక్షుడు దోర్నాల సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, నాయకులు ఎన్నం శివకుమార్, బండిరాల సుశీల, నోముల గణేశ్, గంజి బస్వలింగం, డబ్బీకార్ సాహేశ్, తండ రమేశ్, ఏలే శ్రీనివాస్, రచ్చ సత్యనారాయణ, లింగయ్య, భిక్షపతిచారి, చెరుకు వెంకటేశ్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలి



వలిగొండ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వలిగొండ : ఈ నెల 12,13, 14 తేదీల్లో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిట్టా రాధమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉద్యమ నాయకుడు జిట్టా బాలకృష్ణా రెడ్డి సహకారంతో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలను విజయవంతం చేయాలని యువజన సంఘాల నాయకులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సంక్రాంతి సంబరాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మట్లాడుతూ వివేకానంద జయంతి, జాతీయ యువ జన దినోత్సవాన్ని పురస్కరించుకుని యువజన సంఘాల ఆధ్వర్యంలో పలు క్రీడా పోటీలు నిర్వ హిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బెల్లి చంద్రశేఖర్, కుసంగి రాములు, చిలుకూరి సతి రెడ్డి, మస్కు నర్సింహా,నానచర్ల రమేష్, మోహన్, యాదగిరి, కంకల శ్రీనివాస్,వంశీ కృష్ణ పాల్గొన్నారు.

మోత్కూరు : ఈ నెల 12, 13,14 తేదీల్లో భువనగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా యువజన సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి సహకారంతో నిర్వహించనున్న సంక్రాతి సంబరాల పోస్టర్‌ను శుక్రవారం మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గిరివర్ధన్, శంకర్, జంగయ్య, నరేష్, యాదగిరి పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మందుల సామేల్‌ను విమర్శిస్తే సహించేది లేదు

మోత్కూరు : తెలంగాణ ఉద్యమకారుడు, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌ను విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ కూరెళ్ల శ్రీరాములు, 12వ వార్డు అధ్యక్షుడు మెంట నర్సింహ, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంట నగేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మెంట సురేష్ అన్నారు. శుక్రవారం మోత్కూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎమ్మెల్యే సామేల్‌పై విమర్శలు చేసిన లక్ష్మీదేవికాల్వ సర్పంచ్ నారగోని అంజయ్య బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ కూరెళ్ల రమేష్, నర్సింహ, అంజయ్య, అయిలయ్య, పక్కీర్, నర్సింహ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

యాదగిరిగుట్ట : ఎమ్మార్పీఎస్ టీఎస్ యాదగిరిగుట్ట మండల నూతన కమిటీని శుక్రవారం మాజీ మండల అధ్యక్షుడు గుర్రం మహేందర్ అధ్యక్షతన జిల్లా అధ్యక్షుడు కూరెళ్ల రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బైరపాక నాగరాజు సమక్షంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మూడుగుల రాములు, అధ్యక్షుడిగా వడ్లకొండ శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా దుబ్బాసి కుమార్, కొండమడుగు మహేష్, ప్రధాన కార్యదర్శిగా మొగిలిపాక ప్రకాష్, సహాయ కార్యదర్శిగా నెమిలే వెంకటేష్, గుర్రం మహేష్, కార్యదర్శిగా నమిలే ఇసాక్, బోనగిరి స్వామి, సహాయ కార్యదర్శిగా నమిలే చింటు, వడ్లకొండ నరేష్, ప్రచార కార్యదర్శులుగా మొగిలిపాక నర్సింహులు, వడ్లకొండ భగత్, గుండ్ల శ్రీను, ఇంజ గణేష్, బొల్లారం స్వామిలను నియమించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మహేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.